

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

ఎపిఇపిడిసిఎల్ ఆధ్వర్యాన గురువారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.శ్రీధర్‌వర్మ తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ డివిజన్‌లోని పేపర్ మిల్ స్టాఫ్ క్వార్టర్స్ ఆవరణలో సబ్ డివిజన్ కార్యాలయం వద్ద విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలకు పరిష్కారము పొందవలసినదిగా ఆయన సూచించారు. ఈ సమావేశమునకు సిజిఆర్ఎఫ్ చైర్మన్ డాక్టర్ బి.సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు వి.జనార్దనరావు, స్వతంత్ర సభ్యులు డాక్టర్ రాయసం సురేంద్ర కుమార్ హాజరవుతారని తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - దేవరపల్లి

రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమానికి ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. స్థానిక కాకర్ల కల్యాణ మండపంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని జనసేన పార్టీ ఎంఎల్‌ఎలు, మంత్రి కందుల దుర్గేష్‌కు బుధవారం జనసేన పార్టీ గోపాలపురం ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు అధ్యక్షతన ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేసిన కార్యకర్తల సేవలు వెలకట్టలేనివని అన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాజమహేంద్రవరం నుంచి బుట్టాయిగూడెం వరకు ఉన్న పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం రైతులకు రూ.1600 కోట్లు బకాయి పడిందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ బకాయిలను చెల్లించినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచి జనసేన పార్టీ చరిత్ర సృష్టించిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో రూ.3000 పెన్షన్ ఇస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నెలలోనే రూ.4000కు పెన్షన్ పెంచినట్లు తెలిపారు. పాలనానుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి పనిచేసే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ పోరాట స్ఫూర్తితో పని చేయాలని జనసేన శ్రేణులకు పిలుపు నిచ్చారు. డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యను వాయిదా వేయకుండా మెట్ట ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో కృషి చేయాలని మంత్రిని సూచించారు. గోపాలపురం ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ తన విజయానికి కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు. తాడేపల్లిగూడెం ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు, పోలవరం ఎంఎల్‌ఎ బాలరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మి, కరాటం సాయి, కొవ్వూరు ఇంచార్జ్ టి.వి.రామారావు, నాయకులు కాట్నం గణేష్, అనిశెట్టి గంగారావు, కంబాల సత్తిబాబు, చప్పడి శివ నాగ ప్రసాద్, పసుపులేటి శివ నాగ ప్రసాద్, నాయుడు దుర్గాప్రసాద్, కె.మధులత, ఆండ్రు అనిల్, గన్నమని హరికృష్ణ, సుంకర దుర్గారావు, ముళ్లపూడి దొరబాబు చౌదరి, పెనుమత్స సుబ్బరాజు, శెట్టిపల్లి నాగరాజు, కాల వెంకటరత్నం, చొడసాని బాపిరాజు, పోల్నాటి రాజేంద్ర, దాకారపు నరసింహమూర్తి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్



హాస్టల్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు

వసతి గృహాలు, చైల్డ్ కేర్ కేంద్రాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిల్లాలో పలు ప్రవేట్ వసతి గృహాలను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించామని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సంక్షేమ శాఖల అధికారులు వసతి గృహాలను, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్, పిల్లల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. బుధవారం 15 చోట్ల వసతి గహాలను సందర్శించి అక్కడ వసతులను పరిశీలించినట్లు తెలిపారు. ఆయా వసతి గహాలలో కొన్నింటిలో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం, అనుమతులు లేకుండా నిర్వహించే వాటిని అధికారులు గుర్తించినట్లు తెలిపారు. వాటి విషయంలో తగిన చర్యలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. మెనూ ప్రకారం ఆహారం అందించక పోవడం, పారిశుధ్య నిర్వహణ లోపాలు, పరిమితికి మించి ఉండడం గుర్తించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో గిరిజన సంక్షేమ అధికారి కెఎన్.జ్యోతి, బిసి సంక్షేమ అధికారి శశాంక, ఐసిడిఎస్ అధికారి కె.నాగలక్ష్మి , సాంఘిక సంక్షేమ అధికారి ఎం.సందీప్ పాల్గొన్నారు.

సేంద్రియ సాగుతో అధిక దిగుబడి

ప్రజాశక్తి-కడియం

సేంద్రియ వ్యవసాయం చేపట్టడం ద్వారా అన్నదాతలు అధిక దిగుబడులు సాధించవచ్చునని కడియం వ్యవసాయ శాఖ అధికారి కె.ద్వారకాదేవి తెలిపారు. మండలంలోని దుళ్లలో రైతులకు ఐఎన్‌డిజిఎపి కార్యక్రమంలో భాగంగా క్రిమిసంహారక రహిత మందుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించి రైతులు మేలైన, నాణ్యమైన, అధిక దిగుబడులు సాధించవచ్చునని ఎఒ అన్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందే లక్ష్యంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని తెలిపారు.

కోల్‌కత్తా ఘటనపై నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం, చాగల్లు

కలకత్తా ఆసుపత్రిలో హత్యాచారానికి గురైన యువతి కుటుంబానికి న్యాయం చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం చాగల్లు బస్టాండ్ సెంటర్ నుంచి సుగర్ ఫ్యాక్టరీ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణకు కఠిన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా మహిళా ఉద్యోగులు, కార్మికులకు రక్షణ కల్పించాలని, సుప్రీంకోర్టు ఆదేశించినట్లుగా తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఆశ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె.పోశమ్మ మాట్లాడుతూ మద్యం, మత్తు పదార్థాల విచ్చలవిడితనం వల్ల మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి దారుణాలు జరిగినప్పుడు ప్రభుత్వాలు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగి దోషులకు కఠిన శిక్షలు పడినప్పుడే ఇలాంటివి తగ్గుతాయన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సుందర్ బాబు మాట్లాడుతూ హత్యాచారం జరిగితే అక్కడి ముఖ్యమంత్రి ర్యాలీలు చేయడం, కేంద్రంలోని బిజెపి నాయకులు ర్యాలీలు చేయడం హాస్యాస్పదమన్నారు. దోషులను వదిలిపెట్టి సమస్యను పక్కదారి పట్టించడమే అన్నారు. ప్రజలు అక్కడ ప్రభుత్వానికి అధికారం ఇచ్చి మహిళలకు రక్షణ కల్పించమంటే దాన్ని వదిలేసి ర్యాలీలు తీయడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే డాక్టర్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఎంతటి వారైనా దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న దాడులు, లైంగిక వేధింపులు, అత్యాచారాలపై కఠిన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు కామిశెట్టి దుర్గారావు, ఎస్‌కె.ఆదం, ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు పిల్లి శ్రీనివాసమూర్తి, టి.నారాయణరావు, పోలిశెట్టి వెంకట నాగేశ్వరరావు, భవననిర్మాణ కార్మికుల సంఘం భవన నిర్మాణం కార్మికుల సంఘం నాయకులు తాతారావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు పి.విజయ కుమారి, సుశీల, ఆశ యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, కస్తూరి, సుధారాణి, విఒఎల సంఘం నుండి సంగీత, వరలక్ష్మి, రాణి పాల్గొన్నారు. రాజమహేంద్రవరం స్థానిక 28వ వార్డు రామాలయం సెంటర్‌లో బిసి సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ బిల్డర్ చిన్నా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవ హారంగా ఏర్పాటు చేశారు. గేడి అన్నపూర్ణ రాజు, బూర కనక లింగేశ్వరావు, పోతల సతీష్, గాడి తాతారావు, దువడా గౌరీ శంకర్, సంకు సత్తిరాజు, ఆర్.వంశీ. బి.రమణ, యు.సూర్య పాల్గొన్నారు.



చాగల్లులో నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నేతలు

అంతరిక్ష దినోత్సవాలకు విద్యార్థులు

ప్రజాశక్తి - సీతానగరం

జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా బుధవారం సీతానగరం పువ్వాడ సత్యమాంబ స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. విభాగాల వారీగా మోడల్ మేకింగ్, స్పేస్ క్విజ్, పోస్టర్ మేకింగ్‌లలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మోడల్ మేకింగ్ విభాగం నుంచి జిల్లా పరిషత్ పాఠశాల వెదుళ్ళపల్లి విద్యార్థులు మనోహర్, మురళి, పోస్టర్ మేకింగ్ విభాగం నుండి సీతానగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి సిహెచ్.దుర్గ నందిని, క్విజ్ విభాగంలో జిల్లా పరిషత్ పాఠశాల రఘుదేవపురం విద్యార్థులు ప్రసాద్, జాహ్నవి ఎంపికయ్యారు. న్యాయనిర్ణేతలుగా కె.సతీష్ బాబు, మోహన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.వీరభద్ర రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పీడీ సింహాద్రి, సిఆర్‌పి బేగం తదితరులు పాల్గొన్నారు.



ప్రాజెక్టులతో సీతానగరం విద్యార్థులు, ఉపాధ్యాయులు

రోడ్డు ప్రమాదంపై స్పందించిన కలెక్టర్

ప్రజాశక్తి-రాజానగరం

జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంపై జిల్లా కలెక్టర్ స్పందించి 108కు కాల్ చేసి తక్షణం వైద్యం అందేలా చేశారు. క్షేత్ర స్థాయిలో పర్యటనలో భాగంగా కలెక్టర్ పి.ప్రశాంతి రాజానగరం వస్తుండగా జాతీయ రహదారి జిఎస్‌ఎల్ మెడికల్ కళాశాల సమీపంలో బైకు, లారీ ఢీ కొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలై రహదారిపై పడిపోయారు. అటుగా వెళ్తున్న జిల్లా కలెక్టర్ కారు ఆపి కిందకు దిగి 108కు కాల్ చేశారు. తక్షణం వైద్య సహాయానికి జిఎస్‌ఎల్ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళాలని 108 సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో వైద్యులతో ఫోన్‌లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ప్రమాదానికి గురైన వారు పెద్దాపురం మండలం ఆనూరు, కొత్తూరు గ్రామాలకు చెందిన సిహెచ్.దుర్గా ప్రసాద్, జి.వీర వెంకటలక్ష్మి, సిహెచ్.మసిరమ్మ ఉన్నారు.

ఎస్‌సి వర్గీకరణ తీర్పుపై పలుచోట్ల బంద్

ఎస్‌సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పునకు వ్యతిరేకంగా బుధవారం తూర్పు గోదావరి జిల్లాలో చేపట్టిన బంద్ విజయవంతం అయింది. తెల్లవారుజామునే మాల సామాజికవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చారు. ఆర్‌టిసి బస్సులను అడ్డుకున్నారు. ప్రయివేటు కార్యాలయాలు, విద్యాలయాలు, కిరాణా, ఇతర ఫ్యాన్సీ షాపులు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. అక్కడక్కడా తెరిచిన షాపులు, ప్రభుత్వ కార్యాలయాలను ఆందోళనకారులు మూయించివేశారు. పలు ప్రాంతాల్లో రోడ్లుపై రాస్తారోకోలు, ధర్నాలు, ర్యాలీలు నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

ఉండ్రాజవరం దళితులంతా ఐకమత్యంగా ఉండాలనే సదుద్దేశంతో వర్గీకరణకు వ్యతిరేకంగా బంద్ సంపూర్ణంగా నిర్వహించినట్లు షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు గాడి క్రిష్టఫర్ తెలిపారు. ఉదయం మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వాణిజ్య సముదాయాలు, బ్యాంకులు, తదితర కార్యాలయాలను మూసి వేయించారు. ఉండ్రాజవరం పోలీస్ స్టేషన్ సమీపంలో ప్రధాన రహదారిపైపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గాడి నరసింహారాజు, తప్పెట్ల శేషగిరి, మద్రి అంబేద్కర్, పోలిమట్టి నర్సయ్య, నీరుళ్ల విజయకుమార్, మద్రి జైబాబు, మెండే రమేష్, నూకపెయ్యి టోనీ, చిన్నం సుమన్, రమేష్, మద్రి శ్రీనివాసు, బుద్ర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చాగల్లులో బంద్ నిర్వహించారు. చాగల్లు అంబేద్కర్ సెంటర్ వద్ద నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దారు కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు.

గోకవరం మండల కేంద్రంలో ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద బస్సులును నిలిపివేశారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి పంచాయతీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వర్గీకరణ వద్దు-ఐకమత్యం ముద్దు అని నినాదాలు చేశారు.

తాళ్లపూడి బస్టాండ్ సెంటర్లో మానవహారంతో పాటు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలతో పాటు వ్యాపార దుకాణాలను మూయించి వేశారు. తాళ్లపూడి ప్రక్కిలంక గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. యాళ్ల బాబూరావు, గజ్జరం గ్రామ సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు, యువ నాయకులు గూడా విజయరాజు, పిట్టా శ్రీను, డాకే రాజు పాల్గొన్నారు.



ఉండ్రాజవరంలో రాస్తారోకో చేస్తున్న నాయకులు



చాగల్లులో..



గోకవరంలో..



తాళ్లపూడిలో..



రాధాకృష్ణను సన్మానిస్తున్న మాగంటి బాబు

తణుకు ఎంఎల్‌ఎ రాధాకృష్ణకు సన్మానం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తణుకు ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణను సన్మానించడం తనకు సంతోషం కలిగించిందని మాజీ మంత్రి, మాగంటి బాబు తెలిపారు. చివటం గ్రామంలో ఒక వివాహ వేడుకకు మాగంటి బాబు వచ్చారు. తణుకు ఎంఎల్‌ఎగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన అరిమిల్లి రాధాకృష్ణను పిలిపించి ఘనంగా సత్కరించారు. ఇద్దరూ కలసి బంధువులతో ముచ్చటించారు. అనంతరం వధూవరులు స్వాతి, కృష్ణను ఆశీర్వదించారు.

సర్పంచులకు మూడో రోజు శిక్షణ

ప్రజాశక్తి-చాగల్లు

మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మూడో రోజు పంచాయతీ పరిపాలన, అభివృద్ధిపై శిక్షణ పూర్తయ్యింది. ఈ సందర్భంగా ఎంపిపి మట్టా వీరాస్వామి, ఎంపిడిఒ పి.నిర్మలకుమారి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది. పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్‌లు

ప్రజాశక్తి-గోపాలపురం

పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కృషి చేస్తున్నారని పోతవరం బిఎంసి ఇన్‌ఛార్జి బెజ్జం కోటేశ్వరరావు అన్నారు. సంఘం డైరీ పాల ఉత్పత్తిదారులకు 2023-24 సంవత్సరానికి బోనస్‌లు అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ సుమారు 45 మంది రైతులకు రూ.1,34,750 బోనస్‌లు అందజేశారు. ఇన్సూరెన్స్ కోసం రూ.270 చెల్లించాలని, అందులో రైతులు రూ.90 మాత్రమే చెల్లించాలని డైరీ వారు రూ.90, కేంద్రం రూ.90 చెల్లిస్తారని తెలిపారు. రైతులకు సబ్సిడీపై పశువులకు దాణా, మినరల్ మిక్చర్, వ్యాక్సిన్లు అందించినట్లు తెలిపారు. నాణ్యమైన పాలకు అత్యధికదారుల లభిస్తుందన్నారు. వింత సత్తిరెడ్డి, కర్లపూడి రత్నాజీని ఉత్తమ పాల ఉత్పత్తిదారులుగా ఎంపిక చేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ముళ్ళపూడి సత్యనారాయణ, జ్యేష్ఠ రమేష్, జ్యేష్ఠ అన్నవరం, పద్మావతి, పాలింపాటి రాము, గుంజే మంగయ్య, బోళ్ల ప్రసాద్, పాలింపాటి శ్రీను పాల్గొన్నారు.

ఎస్‌ఐగా నరేంద్ర బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-చాగల్లు


చాగల్లు ఎస్‌ఐగా కె.నరేంద్ర బాధ్యతలు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.కాకినాడ జిల్లా ఇంటిలిజెన్స్‌లో పని ఆయన చాగల్లు పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా చూస్తామని తెలిపారు. దొంగతనాలను అరికట్టడానికి స్పెషల్ పార్టీ టీములను ఏర్పాటు చేస్తామని, పెండింగ్ కేసులను సత్వరమే క్లియర్ చేస్తామని అన్నారు.

పలువురికి ఎంఎల్‌ఎ వేగుళ్ల పరామర్శ

ప్రజాశక్తి-కడియం

మండపేట, రాయవరం మండలాల్లో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను బుధవారం మండపేట ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పరామర్శించారు. మండపేట మండలం కేశవరంలో బొబ్బా రవీంద్ర, నల్లూరు లలిత కుటుంబ సభ్యులను, రాయవరం మండలం మాచవరం గ్రామంలో మలకా కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులను, పసలపూడి గ్రామంలో కర్రి మంగోజి, బీరక వీర్రాఘవ కుటుంబ సభ్యులను ఎంఎల్‌ఎ పరామర్శించారు. ఆయన వెంట కంటిపూడి శ్రీను, ఉండమట్ల సురేష్, ఉండమట్ల గోపి, గుడ్ల ఈశ్వరరావు, ఆళ్ల రాబాబు, దాసరి సుబ్బారావు, పినిపే రాజు, తొర్లపాటి ప్రసాద్, కంటిపూడి సత్యనారాయణ, కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, కొవ్వూరి ఆదిరెడ్డి, కోడి చిన అప్పారావు, గండి చంద్రశేఖర్, గోసంగి శివ, నెల్లి రాము, ఏలేటి పెద్ద, పులిదిండి సత్యనారాయణ, గండి అప్పారావు, మల్లిడి సూర్రెడ్డి, అనసూరి శ్రీను, కర్రి కృష్ణారెడ్డి, నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, నల్లమిల్లి సతీష్ రెడ్డి, నల్లమిల్లి వెంకన్నబాబు, బొడబళ్ళ అప్పలస్వామి ఉన్నారు.

కార్టూ'నిజం'



మోడీ పర్యటనలపై శ్వేతపత్రం ప్రకటించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రధాని మోడీ ఇప్పటివరకు చేసిన విదేశీ పర్యటనపై శ్వేత పత్రం ప్రకటించాలని సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్రరాజు డిమాండ్ చేసారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెహ్రూ దగ్గర నుంచి ఏ ప్రధాని విదేశాలకు వెళ్లినా ద్వైపాక్షిక ఒప్పందంలో, త్రైపాక్షిక ఒప్పందంలో, దేశానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చల కోసమో, వర్తక వాణిజ్య అభివద్ధికోసమే సంతకాలు చేసిన దాఖలాలు ఉన్నాయని అయితే మోడీ పర్యటన వల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరిందో వెల్లడించాలని ఆయన కోరారు. మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలో కంటే విదేశాల్లో ఎక్కువ ఉన్నారని, దీనివలన మన దేశానికి ఏ రకమైన ఉపయోగం చేకూరిందో కూడా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. డాలర్ రేట్‌ను ప్రపంచ స్థాయిలో తగ్గిస్తానని చెప్పిన మోడీ ఈరోజు డాలర్ రేట్ ఎంత ఉందో తెలియజేయాలన్నారు. దేశంలో మైనింగ్ కార్యకలాపాలను అంబానీలకు కట్టబెట్టారని, ఫలితంగా ఇటీవల కాలంలో అదానీ సంస్థపై పలు ఆరోపణలు వస్తున్నాయని రుద్రరాజు పేర్కొన్నారు. దీనిపై జాయింట్ పార్లమెంట్ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో కాంగ్రెస్ బలం పుంజుకుంటోందని చెబుతూ త్వరలో ఎన్నికలు జరగనున్న మహారాష్ట్ర, జార్ఖండ్, హార్యానా రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మూడు పార్టీలు కలిపి ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రుద్రరాజు డిమాండ్ చేసారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణలో హామీలు నెరవేస్తున్నారని, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని అమలు చేసారని ఆయన పేర్కొన్నారు. ఎపిలో ఇంతవరకు ఎందుకు అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనేకసార్లు ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రత్యేక హోదాపై ఏనాడూ స్పందించలేదన్నారు. పోలవరం ప్రాజెక్టును కూడా పక్కన పెట్టేశారన్నారు. గత ప్రభుత్వం తప్పు చేయబట్టే కూటమిని గెలిపించారని అలాంటప్పుడు సక్రమంగా పాలన చేయాలన్నారు. బాలేపల్లి మురళీధర్, బోడా వెంకట్, టికె విశ్వేశ్వర రెడ్డి, అబ్దుల్లా షరీఫ్, కిషోర్ కుమార్ జైన్, ఐఎన్‌టియుసి నాయకులు దొంతుమళ్ల రామ్ కుమార్, శివకోటి రాజు తదితరులు పాల్గొన్నారు.

అర్బన్‌లో ఉపాధ్యాయుల సర్దుబాటు పూర్తి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం అర్బన్ మండల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల పని సర్దుబాటు కౌన్సిలింగ్ డిఐ ఆఫ్ స్కూల్స్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఉపాధ్యాయులు ఈ కౌన్సిలింగ్‌ఉ హాజరై వారి సీనియారిటీ ప్రకారం వివిధ పాఠశాలలు ఎంచుకున్నారు. అర్బన్ ఎంఇఒ బి.దిలీప్ కుమార్, డివైఇఒ ఇ.నారాయణ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.రవిబాబు, ఎపిటిఎఫ్ నాయకులు లివింగ్స్టన్, ఎస్‌టియు నాయకులు డి.మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా బి.దిలీప్ కుమార్ మాట్లాడుతూ తొలుత మూడు సబ్జెక్టుల్లో కౌన్సెలింగ్ పూర్తి చేశామని, మిగిలిన సబ్జెక్టులు, సెకండరీ గ్రేడ్ టీచర్ల కౌన్సిలింగ్ త్వరలోనే నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.రవిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు ద్వారా ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీరి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. యుటిఎఫ్ ప్రాతినిధ్యం మేరకు మేనేజ్మెంట్ల వారీగా కౌన్సిలింగ్‌పై డిఇఒ వాసుదేవరావుకు కృతజ్ఞతలు తెలిపారు.



నియామక పత్రాలు అందిస్తున్న డిఐ



సిఐను అభినందిస్తున్న సభ్యులు

సిఐను కలిసిన నర్సరీ సభ్యులు

ప్రజాశక్తి-కడియం

ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావును కడియం సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లు పోలరాజు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పోలరాజు మాట్లాడుతూ మండలంలో ఇటీవల జరుగుతున్న పలు మొక్కల దొంగతనాలు గురించి తెలిపారు. రాత్రిపూట నర్సరీల రోడ్లపై గస్తీ నిర్వహిస్తామని సిఐ చెప్పారన్నారు. కడియపులంక నుంచి పొట్టిలంక వరకూ నేషనల్ హైవే మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయాలని కోరగా, సిఐ స్పందించి హైవే అథారిటీ దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పెనుమాక కొండబాబు, సెక్రటరీ గాధ నాగేశ్వరరావు, డైరెక్టర్లు గట్టా కృష్ణ భగవాన్, రావిపాటి రామకృష్ణ, తాడాల బాలమురళీకృష్ణ, జంగా సుబ్బారావు, గరగా నాగేశ్వరరావు, అడ్డగర్ల రమేష్, గాజుల రత్తయ్య, తాడాల నాగేశ్వరరావు, పిల్లా శీనివాస్, కొండేపూడి నాగు, వడ్లమూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

దాడి ఘటనలో కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

దాడి ఘటనలో వ్యక్తిపై సీతానగరం ఎస్ఐ ఫణి మోహన్ కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. సీతానగరం గ్రామంలో లంకూరుకు చెందిన దుళ్ళ మహాలక్ష్మి అనే వ్యక్తి ఆగస్టు 19వ తేదీన రోజువారీ పనిలో భాగంగా సీతానగరం లంకలో గేదెలను మేపడానికి తీసుకుని వెళ్ళాడు. అతనితోపాటు లంకూరుకి చెందిన మాగాపు దుర్గాప్రసాద్ అనే వ్యక్తి కూడా గేదెలను మేపడానికి వెళ్లగా అక్కడ ఇద్దరిమధ్య వాగ్వాదం జరిగింది. మాగాపు దుర్గాప్రసాద్ దుళ్ళ మహాలక్ష్మి అను వ్యక్తిని వెనుక నుండి టవల్‌తో మొహం కప్పి కర్రతో తలపై, వీపుపై , కుడు చేతిపై దాడి చేయగా దుళ్ళ మహాలక్ష్మి స్పృహ కోల్పోయాడు. అనంతరం గోదావరిలో విసిరేసాడు. కుటుంబ సభ్యులు అతని కోసం వెతకగా గోదారి గట్టు వద్ద గాయాలతో పడి ఉండగా వెంటనే సీతానగరం రమా నర్సింగ్ హోమ్‌కు తీసుకుని వెళ్లి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి జిఎస్ఎల్ హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందిస్తున్నారు. దుళ్ళ మహాలక్ష్మి వాంగ్మూలం రికార్డ్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఫణి మోహన్ తెలిపారు.

సారా బట్టీపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని జె.కొత్తూరు పరిధిలో సారా బట్టీపై పోలీసులు దాడి చేశారు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో బుధవారం ఎస్ఐ టి.రఘునాథరావు ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. నిల్వ చేసిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సారాను తయారు చేస్తున్న గూడుపు వెంకటరమణను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సైబర్ నేరంపై కేసు నమోదు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో సైబర్ నేరంపై కేసు నమోదు అయింది. ఎస్ఐ యువి.శివనాగబాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తాళ్లూరు గ్రామానికి చెందిన పుచ్చకాయల వెంకటరమణ కి ఒక గుర్తు తెలియని నెంబర్ నుంచి లింక్ వచ్చింది. దానిని ఓపెన్ చేయడంతో తన బ్యాంకు అకౌంట్ నుంచి రూ.2.62 లక్షల నగదు విత్‌డ్రా అయిపోయింది. ఈ మేరకు బాధితుడి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కేసును జగ్గంపేట సిఐ ఎస్.లక్ష్మణరావు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చెముడులంక శివారు గాంధీనగరం 216వ నెంబర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో బుధవారం ఇద్దరు గాయపడ్డారని హైవే పెట్రోలింగ్ సిబ్బంది తెలిపారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండకు చెందిన పీతల రవికృష్ణ, ఏలూరుకు చెందిన వి.వర్ధన్ రాజమహేంద్రవరం శుభకార్యానికి వెళ్లి వారి గ్రామానికి తిరిగి ద్విచక్ర వాహనం పై వస్తున్నారు. అయితే వారి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం వెనుక చక్రంలో ఏర్పడిన సాంకేతిక లోపంతో రోడ్డుపై పడిపోవడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో హైవే అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను రాజమహేంద్రవరం ప్రభుత్వా ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.

చెరువులో పడి యువకుని మృతి

ప్రజాశక్తి - మామిడికుదురు

కూలి పనులు చేస్తున్న వ్యక్తికి ఫిట్స్ రావడంతో బుధవారం మృతి చెందాడు. వివరాలు ఇవి.. అప్పనపల్లిలో వేగి శ్రీనివాసరావుకి చెందిన చేపల చెరువు వద్ద బి.దొడ్డవరానిక చెందిన కుంచె దుర్గాప్రసాద్ (32) చేపల చెరువు వద్ద కూలి పని చేస్తున్నాడు. ఈ సమయంలో ఫిట్స్ రావడంతో చెరువులో పడిపోయాడు. రెండు గంటల వరకు సమీపంలో ఎవ్వరు చూడకపోవడంతో చనిపోయాడు. మృతుడు పెద్దన్నయ్య కుంచె శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నగరం ఎస్ఐ చైతన్య కుమార్ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కరప

గురజనాపల్లి రొయ్యల చెరువుల వద్ద పనిచేసే ఒక వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..గురజానపల్లి గ్రామానికి చెందిన రైతులకు సంబంధించి రొయ్యల చెరువుల వద్ద అదే గ్రామానికి చెందిన మృతుడు మరుకుర్తి సత్తిబాబు (39) పని చేస్తున్నాడు. బుధవారం రాత్రి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. సంఘటన స్థలానికి ఎస్ఐ చేరుకున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

గోదావరి విశ్వవిద్యాలయానికి పురస్కారాలు

ప్రజాశక్తి-రాజానగరం

జెఎన్‌టియుకె 17వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జిజియు)కి అత్యధిక అవార్డులు వచ్చాయని విశ్వవిద్యాలయం కులపతి, చైతన్య సంస్థల చైర్మన్ కెవివి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు), విసి డాక్టర్ యు.చంద్రశేఖర్ తెలిపారు. జిజియు ప్రాంగణంలో బుధవారం అభినందన సభ నిర్వహించారు. దీనిలో చైతన్య రాజు మాట్లాడుతూ గైట్ అటానమస్ కళాశాల నాక్-ఎ ప్లస్‌ప్లస్ అక్రిడేషన్‌తో వరుసగా ఆరోసారి ప్రతిష్టాత్మకమైన ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ సాధించినందుకు గైట్ కళాశాల, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయంగా ఆవిర్భవించిందన్నారు. అప్‌గ్రేడేషన్ అవార్డును జిజియు రిజిస్ట్రార్ డాక్టర్ పిఎంఎంఎస్ శర్మ, డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరావుకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఇన్‌ఛార్జి చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రావు, జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి ఉపకులపతి మురళీకృష్ణ అందజేశారని చెప్పారు. అనుబంధ కళాశాలల పరిధిలో గైట్ అటానమస్ కళాశాల మెకానికల్ విభాగం ఆచార్యులు డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, సిఎస్ఇ విభాగం ఆచార్య డాక్టర్ బి.సుజాత ఉత్తమ అధ్యాపక పురస్కారాలను అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతను చాన్సలర్ చైతన్య రాజు, వైస్ ఛాన్సలర్ డాక్టర్ చంద్రశేఖర్ అభినందించారు. దీనిలో డాక్టర్ ఎన్.లీలావతి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేసి అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్



సమావేశంలో మాట్లాడుతున్న దూసర్లపూడి

అర్బన్ విలీనం గ్రామాలను కార్పొరేషన్‌గా అప్ గ్రేడ్ చేసి అభివృద్ధి చేయాలని పౌర సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. బుధవారం రమణయ్యపేటలో జరిగి న సమావేశంలో పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణ రాజు మాట్లాడుతూ ఎన్‌డిఎ ప్రభుత్వం రూరల్ గ్రామాలకు రు.998 కోట్లు, అర్బన్ గ్రామాలకు రు.454 కోట్లు కేటాయించినా కాకినాడ విలీన గ్రామాలకు 15వ ఆర్థిక సంఘం నిధులు దక్కలేదన్నారు. దీనికి కారణం పంచాయతీ రాజ్ నుంచి ఆయా గ్రామాలను కార్పొరేషన్‌లోకి విలీనం చేయడం వల్ల మాత్రమేనని అన్నారు. కాకినాడ కార్పొరేషన్‌కు చేరిన గ్రామ రికార్డులు వెనక్కి వెళ్లిన విధానంపై జ్యూడిషియల్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

23న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు, కాజులూరు

తాళ్ళరేవు, చొల్లంగి సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 23వ తేదీ ఉదయం 7:30 గంటల నుంచి మధ్యాహ్నం 1: 30 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఎపిఇపిడిసిఎల్ ఈఈ ఉదయభాస్కర్ తెలిపారు. తాళ్లరేవు, పి. మల్లవరం, జార్జిపేట, గాడిమొగ, బైరవపాలెం, పోలేకుర్రు పంచాయతీల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు, సీతారాంపురం, కోరంగి, పెద్ద బొడ్డు వెంకటాయపాలెం, చిన్న బొడ్డు వెంకటయపాలెం, చొల్లంగి, చొల్లంగిపేట, జి. వేమవరం, కొత్తూరు, రామన్నపాలెం, పటవల, శాంతమూలకు విద్యుత్ సరఫరాకు అంతరాయము కలుగుతుందని, కావున వినియోగదారులు సహకరించాలని కోరారు. అలాగే కాజులూరు సబ్ స్టేషన్‌లో గల 11 కెవి ఫీడర్స్ పరిధిలోని కాజులూరు, ఐతపూడి, తిప్పరాజుపాలెం,.శీల, ఒంటితాడి, పల్లిపాలెం ఏరియాలోని ఆక్వా, పరిశ్రమలకు సంబంధించి విద్యుత్ సరఫరాను నిలపుదల చేయడం జరుగుతుందని ఈఈ ఎన్.ఉదయ భాస్కర్ తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

ఎలుకల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం



ఎలుకల నిర్మూలనపై సూచనలు ఇస్తున్న జ్యోతి

పంటలకు అధికంగా నష్టాన్ని చేకూర్చే ఎలుకల నిర్మూలనకు రైతులు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి పిలుపు నిచ్చారు. బుధవారం సిరిపురంలో నిర్వహించిన 5వ వారం పొలంబడి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎలుకల బెడద అధికంగా ఉన్నందున రైతులు ముందుగా సజీవ బొరియలను గుర్తించాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతులు ఒక హెక్టారులో 50 సజీవ బొరియలు ఉంటే బ్రోమో డయోలిన్ మందును వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

నూతన ఒప్పందం పట్ల హర్షం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యుత్ శాఖ ఉద్యోగులకు ఎటువంటి కోతలు లేకుండా మాక్సిమం స్కేలు ఇస్తామని ప్రభుత్వం అంగీకరిస్తూ ఒప్పందం చేసుకోవడంపై ఎపి స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్(327) కంపెనీ సెక్రటరీ పిఎస్ఎస్.వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 2022లో విద్యుత్ శాఖ ఉద్యోగులకు సంబంధించి నూతన ఒప్పందం జరిగిందన్నారు. అయితే ఆ ఒప్పందం ప్రకారం నాటి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. పైగా ఆ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.ఆ ఉత్తర్వులు ప్రకారం మాస్టర్ స్కేల్ అమలు చేయకుండా ప్రతి క్యాడర్‌కి టైం స్కేల్ పెట్టిందన్నారు. 2022 నుంచి ఇప్పటివరకు టైం స్కేల్ అమలు చేస్తున్నారని, దీనివల్ల సీనియర్ మోస్ట్ ఉద్యోగస్తులకు, రిటైర్ అయిన ఉద్యోగస్తులకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర విద్యుత్ జెఎసి చేసిన చర్చలు సాగించిందన్నారు. ఎటువంటి కోతలు లేకుండా రూ.2.60 లక్షల వరకూ మాక్సిమం స్కేలు ఇస్తామని యాజమాన్యానికి, జెఎసి మధ్య ఒప్పందం జరిగిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వానికి, ట్రాన్స్‌కో యాజమాన్యానికి, ఉద్యోగ జెఎసికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

'సిరిపల్లి'లో నిషేధిత జాబితాలో అనధికార లే ఔట్

ప్రజాశక్తి-అయినవిల్లి

మండలంలోని సిరిపల్లి గ్రామం నందు గల సర్వే నెంబర్ 151-2 నందు 1.25 ఎకరాలు నందు నిర్మించిన అనధికార లేఔట్‌పై గతంలో అమలాపురం అర్బన్ డెవలప్ మెంట్ అధికారులకు మరియు సర్వోన్నత న్యాయ స్థానం (సుప్రీం కోర్టు) వారికి పిటిషన్ దాఖలు చేశారు. ఫిర్యాదు విచారణ చర్యల్లో భాగంగా బుధవారం అమలాపురం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ వారు ఈ అనధికార లేఔట్‌ను ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా లే ఔట్‌గా వేశారని, ఈ కారణంగా ఈ అనధికార లేఔట్ నందు ప్లాట్లు లేదా స్థలములు కొనుగోలు చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. ఈ అనధికార లేఔట్‌లో ప్లాట్లు లేదా స్థలములు అమ్మకము, కొనుగోలుకు వీలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయబడవు అని మరియు మౌలిక వసతులు అనగా కరెంట్, నీరు, డ్రెయిన్, ఇంటి నిర్మాణానికి సంబంధించిన అనుమతులు కల్పించబడవని అమలాపురం అర్బన్ డెవలప్ మెంట్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని దమ్మెన్నులో కోదండ రామాలయం పునర్నిర్మాణానికి పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ గురజర్ల సత్యనారాయణ తెలిపారు. 100 ఏళ్ల చరిత్ర కలిగిన దేవాలయం శిథిలం అయిపోవడంతో పునర్నిర్మాణం కోసం పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రూ.40 లక్షల అంచనాతో పునర్నిర్మించ తలపెట్టిన దేవాలయానికి చందాలు ఇచ్చేందుకు సుముఖత తెలిపిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, కొర్లేపర సూర్య భాస్కరరావు, పెచ్చెట్టి నాగేశ్వరరావు, మిద్దే సత్యనారాయణ, ఈడుపుగంటి సత్యనారాయణ, పాలూరు కొండయ్య, రాగిపాటి సత్యనారాయణ, పోబోలు నాగరాజు పాల్గొన్నారు.

గ్రామ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-కడియం

గ్రామాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మండలంలోని దుళ్ల గ్రామ సర్పంచ్ కొండపల్లి పట్టియ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు గ్రామంలోని రోడ్లకు రెండు వైపులా, ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలను తొలగించాలని, గ్రామాన్ని సుందరీకరణ చేసేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. గ్రామంలో ప్లాస్టిక్ రహిత వాతావరణం కలిగించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించే కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పోస్టల్ సిబ్బంది తీరుతో ఖాతాదారుల ఇక్కట్లు

ప్రజాశక్తి-కడియం

పోస్టాఫీసు అంటే నమ్మకానికి చిరునామా పల్లెల నుంచి పట్టణాలు, నగరాల వరకూ ఏ చిన్న ఉత్తరం వచ్చినా భద్రంగా అందజేసి విశ్వసనీయత చాటుకునే వ్యవస్థగా పేరుంది. కడియం పోస్ట్ ఆఫీస్ పనితీరు మాత్రం అధ్వానంగా ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని. ఖాతాదారులపై చులకన భావంతో వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. వీరి పని తీరుపై ఎవరైనా ప్రశ్నిస్తే, నిరంకుశ ధోరణిలో సమాధానం చెబుతున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. దాచుకున్న సొమ్ము తమ అవసరాలకు తీసుకుందామంటే అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వారి అలసత్వంతో గంటలు, గంటలు వేచి ఉండడంతో తమ పనులు కొనసాగటం లేదని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కడియం పోస్ట్ ఆఫీస్ పని తీరుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు. కొందరైతే ఆ శాఖ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

కలవలపల్లి పిహెచ్‌సిలో తనిఖీ

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలం కలవలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ డిఎంహెచ్ఒ జె.సంధ్య తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ నిర్వహించారు. వైద్యులు డాక్టర్ కె.చంద్రబాబు, డాక్టర్ ఎన్ఆర్.శోక్ చంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



గ్రూపు సభ్యులతో మాట్లాడుతున్న ఎడిఎంహెచ్ఒ సరిత

పెద్దాపురం గ్రూప్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం గ్రూప్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎడిఎంహెచ్ఒ డాక్టర్ సరిత అన్నారు. బుధవారం 150 మంది గర్భిణీలు, వృద్ధులు భోజనాలు చేశారు. ఈ భోజన కార్యక్రమాన్ని పరిశీలించిన ఆమె గ్రూపు సభ్యులను అభినందించి మాట్లాడారు. గత 23 వారాలుగా దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రూపు సభ్యులు ఆమెకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూషారాయ్, హెడ్ నర్స్ రమాదేవి, స్టాఫ్ నర్స్ జైభవాని, మన పెద్దాపురం గ్రూప్ సభ్యులు నవీన్, నాని, దేవత రాజేష్‌కుమార్, రాఘవ, జయశ్రీ, లక్ష్మి పాల్గొన్నారు.



రుణ రద్దు పత్రాన్ని అందిస్తున్న ప్రతినిధులు

ఫైనాన్స్, ఇన్సూరెన్స్‌పై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక లారీ యూనియన్ కార్యాలయము వద్ద లారీ ఓనర్స్‌తోపాటు పలువురు వాహన దారులకు స్థానిక శ్రీరామ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ ఫైనాన్స్ రీజనల్ హెడ్ ఎల్‌శ్రీనివాసరావు తమ సంస్థ అందించే ఋణ సౌకర్యంతోపాటు ఇన్సూరెన్స్‌పై కలిగే లాభాలు గురించి వివరించారు. సామర్లకోటలో ఇటీవల మృతి చెందిన లారీ ఓనర్‌కు చెందిన లారీపై అప్పును రద్దు చేసి క్లియరెన్స్ పేపర్లు యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మేనేజర్లు, శ్రీరామ్ ఫైనాన్స్ సిబ్బంది, లారీ ఓనర్లు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

'సిఎస్ఆర్' నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అమలాపురం

కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధుల ద్వారా మంజూరైన పనులకు నిధులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో సిఎస్ఆర్ నిధుల కింద మంజూరైన పనుల పురోగతి మీద సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీస్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2019 -20 సంవత్సరం నుంచి ఇప్పటివరకు సిఎస్ఆర్ నిధుల ద్వారా కోనసీమ ప్రాంతంలో ఎన్ని పనులు మంజూరయ్యాయో అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో సిఎస్ఆర్ నిధుల కింద పనులు చేయడానికి పరిపాలన అనుమతులు లభించి ఇప్పటివరకు ప్రారంభం కాని పనుల గురించి ఎందుచేత ప్రారంభం అవ్వలేదో ఆరా తీశారు. గతంలో మంజూరయ్యి ఇంకా మొదలుకాని పనులు ఇప్పటికీ ఫీజబుల్‌గా ఉన్నాయా? వాటి స్థానంలో ప్రాముఖ్యత ఉన్న పనులు ఏవైనా చేసుకోవచ్చా అనే కోణంలో అధికారులను నివేదిక సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు కోనసీమ ప్రాంతంలో సిఎస్ఆర్ కింద పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు భవనాలు, డ్రెయిన్‌లు, హెడ్ వర్క్స్, తదితర శాఖల కింద 547 పనులు రూ.87.25 కోట్ల అంచనా వ్యయం తో పరిపాలన అనుమతులు మంజూరు చేశారన్నారు. వీటి లో రూ.25.07కోట్లతో 205 పనులు పూర్తయ్యాయన్నారు. రూ.26.14 కోట్లతో 162 పనులు పురోగతిలో ఉన్నాయని 180 పనులు ఇప్పటివరకు వివిధ కారణాల చేత ప్రారంభం కాలేదని తెలిపారు. నిధులు విడుదలవ్వక పెండింగ్లో ఉన్న పనులకు తక్షణమే నిధులు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఒ వెంకటేశ్వర్లు, ఇఇ పంచాయతీరాజ్ చంటిబాబు, ఇఇ ఆర్‌డబ్ల్యూఎస్ ఎం.సురేష్‌బాబు, డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ శివశంకరప్రసాద్, అమలాపురం మున్సిపల్ కమిషనర్ మనోహర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గొల్లప్రోలు నగర పంచాయతి
హెచ్చరిక

ప్రజలకు తెలియచేయడం ఏమనగా ఈ క్రింది జాబితాలో పొందుపరిచిన స్థలం/ ఫ్లాట్లు ఎటువంటి అనుమతులు లేకుండా అనధికరంగా లే అవుట్లు వేసియున్నారు.

GOLLAPROLU NAGARPANCHAYAT
Identification of Unauthorised Layouts

S.No.	Name of the Unauthorised layout	Extent in Ac.	Sy. No.	Village	Mandal
1	Karanam gari thota	1.18	597/2	Gollaprolu	Gollaprolu
2	Sivalayam manyam	1	98/1	Gollaprolu	Gollaprolu
3	Devinagaram	2.26	89/2	Gollaprolu	Gollaprolu
4	Kothapeta	0.9	12	Gollaprolu	Gollaprolu
5	Devinagaram	0.22	89/4	Gollaprolu	Gollaprolu
6	Gandhinagaram	0.2	600/2	Gollaprolu	Gollaprolu
7	Karanam gari thota	0.36	597/3	Gollaprolu	Gollaprolu
8	Gandhinagaram	1.2	596, 606/1	Gollaprolu	Gollaprolu
9	Gandhinagaram	0.81	619/1	Gollaprolu	Gollaprolu
10	Gandhinagaram	0.14	620/9	Gollaprolu	Gollaprolu
11	Gandhinagaram	0.5	620/10	Gollaprolu	Gollaprolu
12	Devinagaram	0.25	89/3	Gollaprolu	Gollaprolu
13	Devinagaram	1.58	98/2, 3	Gollaprolu	Gollaprolu
14	Karanam gari thota	0.5	590/4	Gollaprolu	Gollaprolu
15	Ebc colony	0.74	86/2	Gollaprolu	Gollaprolu
16	Gandhinagaram	0.97	623/3	Gollaprolu	Gollaprolu
17	Main Road Ebc colony	2.96	111/1, 2 & 3	Gollaprolu	Gollaprolu
18	Main Road Ebc colony	0.42	149-2	Gollaprolu	Gollaprolu
19	Sivalayam manyam	1	10/4A	Gollaprolu	Gollaprolu
20	Karanam gari thota	1.05	590/4	Gollaprolu	Gollaprolu

కావున పైన తెలియపరిచిన లే అవుట్లు నందు స్థలం లేక ఫ్లాట్లు కొనుగోలు చేయుట చట్ట విరుద్ధం మరియు ఈ ప్లాట్లుకు అమ్మకమునకు కొనుగోలు వీలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయబడవు మరియు ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు, మౌలిక వసతులు అనగా రోడ్లు, కరెంటు, నీరు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించబడవు.

దీనిని గమనించవలసిందిగా విజ్ఞప్తి.

గమనిక: అనఅధికారముగా లే అవుట్లు వేసి మరియు అమ్మకాలు చేయుచున్న స్థలం యజమానులు లేదా డెవలపర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

ఇట్లు: **కమిషనర్,** గొల్లప్రోలు నగర పంచాయతి

హుండీల ద్వారా రూ.15.8 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం



ఆదాయాన్నిలెక్కిస్తున్న సిబ్బంది

స్థానిక మరిడమ్మ ఆలయ హుండీల ఆదాయం రూ.15,83,217 సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామమోహన్‌రావు తెలిపారు. ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, మహారాణి సత్రం కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్, తనిఖీదారు చల్లా బాబునాయుడు, పోలీసుల సమక్షంలో 29 రోజుల మధ్య కాలానికి సంబంధించిన ఆలయ హుండీలను తెరిచి లెక్కింపు జరిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, దేవస్థానం సిబ్బంది, వేద పండితులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది

విపత్తులపై అవగాహన

ప్రజాశక్తి - కరప

విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం జరిగింది. బుధవారం మండలంలోని ఉప్పలంక గ్రామంలో జరిగిన ఈ సదస్సులో ఎన్‌డిఆర్ఎఫ్ బృందం ఇన్‌స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ పాల్గొన్నారు. వరదలు, సునామీలు, తుపాను సమయంలో చేయవలసిన ప్రథమ చికిత్స, రక్తస్రావం నియంత్రణ పద్ధతులు, తల గాయం, లిఫ్టింగ్, మూవింగ్, సిపిఆర్ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మాచరావు, పంచాయతీ కార్యదర్శి సునీల్‌కుమార్, సచివాలయ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, గ్రామ పెద్దలుపాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

వృద్ధుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ కోరారు. బుధవారం బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జాతీయ వృద్ధుల సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో ఉమ్మడి కుటుంబాలు చిన్నాభిన్నమవ్వడంతో వృద్ధులపై శ్రద్ధ తగ్గిందని అన్నారు. పిల్లలు కనక తల్లిదండ్రులను చూడకపోతే ఆర్‌డిఒ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా అడబాల రత్నప్రసాద్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ రేలంగి బాపిరాజు, గల్లా సుబ్బారావులను ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో పి.పార్థసారథి, ఎస్.శ్రీనగేష్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రాఘవరావు, అడబాల సత్యనారాయణ పాల్గొన్నారు.

నోటీస్

మహారాజశ్రీరామచంద్రపురం అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A.339/2022 in O.S. 328/2022

Between
గొలుగూరి వెంకట ప్రవీణ్ కుమార్ రెడ్డి **పిటీషనర్ / వాది**
and
బుద్ధవరపు నాగమణి & 2 అదర్స్ **రెస్పాడెంట్స్ / ప్రతివాద్లు**

3వ రెస్పాండెంట్:
బుద్ధవరపు మంజు అంజని
D/o. శ్రీనివాస సూర్యనారాయణరావు వయస్సు 23 సం॥లు, హిందూ, R/o. D.No. 3-65, సూర్య స్ట్రీట్, ద్రాక్షారామ, రామచంద్రపురం మండలం, తూ.గో.జిల్లా, రామచంద్రపురం JcJc

పై నెంబరు దావాలో పిటీషనర్ / వాది దాఖలు చేసుకొన్న IA 339/2022 లో మీకు శ్రీ కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచు న్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-8-2024 తేది**న పై కోర్టు నందు **ఉ.గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

కోటిపల్లి లోవరాజు
జి.మల్లేశ్వరరావు,
కె. సాయికిరణ్‌కుమార్
అడ్వకేట్స్, రామచంద్రపురం, 9848950994

రామచంద్రపురం
తేది: 21-8-2024

దావా సమన్లు

మహారాజశ్రీరామచంద్రపురం అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No.328/2022

Between
గొలుగూరి వెంకట ప్రవీణ్ కుమార్ రెడ్డి **.... వాది**
and
బుద్ధవరపు నాగమణి & 2 అదర్స్ **ప్రతివాదులు**

3వ ప్రతివాది:
బుద్ధవరపు మంజు అంజని
D/o. శ్రీనివాస సూర్యనారాయణరావు వయస్సు 23 సం॥లు, హిందూ, R/o. D.No. 3-65, సూర్య స్ట్రీట్, ద్రాక్షారామ, రామచంద్రపురం మండలం, తూ.గో.జిల్లా, రామచంద్రపురం JcJc

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-8-2024 తేది**న పై కోర్టు నందు **ఉ.గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

కోటిపల్లి లోవరాజు
జి.మల్లేశ్వరరావు,
కె. సాయికిరణ్‌కుమార్
అడ్వకేట్స్, రామచంద్రపురం, 9848950994

రామచంద్రపురం
తేది: 21-8-2024

అప్పీల్ నోటీస్

మహారాజశ్రీరామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
A.S.No.16/2023

Between
పెద్దింటి రామానుజాచార్యులు **అప్పిలెంట్/వాది**
and
కొప్పిశెట్టి కుందరాజు & 20 అదర్స్ **రెస్పాడెంట్స్ / ప్రతివాదులు**

8వ రెస్పాడెంట్:
కొప్పిశెట్టి సత్యనారాయణ
S/o. పెద వెంకట్రావు, వయస్స 54 సం॥లు, వ్యవసాయం R/o. D.No. 6-13, కుందూరులంక, H/o కుందూరు, కె.గంగవరం మండలం, రామచంద్రపురం JcJc

పై నెంబరు అప్పీల్‌లో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు అప్పీల్ నోటీస్‌లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-8-2024 సం॥ తేది ఉ.గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి తమ ఆక్షేపనలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

కోటిపల్లి లోవరాజు
జి.మల్లేశ్వరరావు,
కె. సాయికిరణ్‌కుమార్
అడ్వకేట్స్, రామచంద్రపురం, 9848950994

రామచంద్రపురం
తేది: 21-8-2024

In the Court of the Principal Senior Civil Judge, Rajamahendravaram
I.P. No. 36/2023

Between:
1. Ponnada Lovaraju
2. Ponnada Satyanarayana
...Petitioners

AND

Yandamuri Sai & 16 Others ***...Respondents***

R-12: Dasari Srinu Reddy, S/o. Not known, Hindu, age 50 years, Business, Lakshmi Ganapathi Acqua Traders, Anaparthi.

R-13: Bethireddy Ammireddy, S/o Not known, Hindu, age 50 years, R/o. Finance Business, Anaparthi.

R-14: Cheerla Ammireddy, S/o. Not aware, Hindu, age 50 years, Finance Business, Gollalamamidada.

...12, 13, 14 Respondents

పై నెంబరు పిటిషన్‌లో R12, R13, R14 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 23-8-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

M.J.DAVIDSON
Associate Advocates
Rajamahendravaram
Cell: 9346382207

రాజమండ్రి
15-8-2024

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.P. No. 19/2021

Between:
Yerubandi Ranga Rao, S/o. late Krishna Rao, Hindu, aged 41 years, Business, D.No. 1-231, Veeravaram, Kadiyam Mandal, E.G.Dt., ***...Petitioner***

AND

Venkata Naga Lakshmi Paper Mills Pvt., Ltd., Rep. by its Proprietor, Corp. Office and Others ***...Respondents***

12: Mudragada Anantha Lakshmi, W/o. Suranna, Hindu, aged 55 years, Veeravaram Post, Damireddypalli, Kadiyam Mandal, E.G.Dt.

27: Chundru Srinivas, Father's name not known, Hindu, aged 40 years, C/o. Siva Shankara Foods, Near International Paper Mill, Katheru, Rajamahendravaram, E.G.Dt.,

34: Chinta Satyanarayana, Father's name not known, Hindu, aged 40 years, Kadiyapulanka, Kadiyam Mandal, E.G.Dist.,

41: Singaluri Praveen, S/o. Appa rao, Hindu, aged 42 years, Jangareddygudem, W.G.Dist.,

...9, 27, 34, 41 Respondents

పై నెంబరు పిటిషన్‌లో 9, 27, 34, 41 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 10-9-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వై.భవాని ప్రసాద్
అడ్వకేట్, రాజమండ్రి

రాజమండ్రి
15-8-2024

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
E.A. No. 10/2022
E.A. No. 41/2021
E.P. No. 283/2008 in
O.S. No. 98/2003

Between:
Velugubanti Surya Chakram, W/o. Atchanna, Hindu, aged 50 years, Gokavaram V & Mandal.
...Petitioner/ Decree Holder

AND

Chintala Gangamma @ Parvathi (died) and Others ***...Respondents/ JDrs***

3. Chintala Appa Rao, S/o. Dalayya, Hindu, aged 65 years, Velampeta, Gokavaram V & Mandal.

4. Chintala Baburao (died) his wife Chintala Ramana, Hindu, aged 55 years, West Gonagudem, Near Electricity Office, Korukonda Mandal.

5. Reddy Ramana (died) W/o. Reddy Veerraju, Husband of deceased Ramana, Velampeta, Gokavaram, Gokavaram (M), Hindu, aged 45 years, Gokavaram.

6. Chintala Satyanarayana (died) wife of Chintala Kumari, Hindu, aged 40 years, Dasari vari Veedhi, Gokavaram, Gokavaram Mandal.

8. Yalla Lakshmi, W/o. Ramakrishna, Hindu, aged 35 years, Tummalava, Nataraj Theatre side, Rajamahendravaram.

...3, 4, 5, 6, 8 Respondents/ JDrs

పై నెంబరు గ్రంథంలో 3, 4, 5, 6, 8 రెస్పాండెంట్స్/ జె.డి.ఆర్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 03-9-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంథంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు గ్రంథను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

సలాది శ్రీనివాసరావు
అడ్వకేట్, రాజమండ్రి
సెల్: 9849197731

రాజమండ్రి
21-8-2024